
18వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,26 సెప్టెంబర్ 2024


## బాధితునికి రూ.2లక్షల 50 వేలు సీఏం రిలీఫ్ ఫండ్



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని వేములదీవి గ్రామానికి చెందిన పోతభతుల ఈశ్వర్‌రావు అనేవ్యక్తి ఏఓయస్‌డి వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. వైద్యం నిమిత్తం 5లక్షలు వరకు అవసరం కాగా,ఆర్థిక స్థోమత సరిపోకఈవిషయం నియోజక వర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ దృష్టికి తీసుకు వచ్చారు. తక్షణమే నాయకర్ వారికి సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రూ. 2,50 వేలు మంజూరు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చిన చైర్ పర్సన్, కమీషనర్




**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛత హిసేవ" క్షం(15)రోజుల క్యాంపెయినింగ్‌లో భాగంగా బుధవారం పట్టణంలో రోడ్లను శుభ్రం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, కమిషనర్ ఎం అంజయ్య పలువురు సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో పాటు చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అందరూ పరిశుభ్రత పాటించటం వల్ల అనేక రోగాల నుండి బయటపడవచ్చునన్నారు. ఇంటితోపాటు, పరిసరాలు, రోడ్లు శుభ్రంగా ఉండేలాగా ప్రజలు సహకరించాలని ఆమె అన్నారు. రేపుఅంబేద్కర్ సెంటర్ నుండి శివాలయం సెంటర్ వరకు క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. సానిటరి ఇంస్పెక్టర్ మేస్త్రిలు. మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను ఆదుకున్న కూటమి ప్రభుత్వం

### - రానున్న 5 ఏళ్లు అభివృద్ధి వైపే ప్రభుత్వం పయనం




**ఏలూరు,మేజర్‌న్యూస్:** చింతలపూడిఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి నూజివీడు నియోజకవర్గ ప్రజల కలను సాకారం చేస్తామని రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. బుధవారం నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి 100 రోజుల్లో ఎన్.డి.ఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అక్కడ ప్రజల సమస్యలను మంత్రి అడిగితెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా మూలన పడిన చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తిచేసి నియోజకవర్గం ప్రజలు, రైతులకు సాగు, త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రానున్న ఐదేళ్లలోఅన్ని రంగాల్లో అభివృద్ధివైపే పరుగులు పెడుతుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో అన్నిరంగాలను విచ్ఛినం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వరదల సమయంలో ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా ఆపదలో వున్న ప్రజలను ఆదుకునేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకున్నారన్నారు.
సహాయ పునరావాస కార్యక్రమాలపై ప్రజలచే శభాష్ అనిపించుకున్న ప్రభుత్వం మనదని అన్నారు. వరద బాధితులను ఆదుకునే కార్యక్రమంలో బాగంగా నష్టపోయిన వారికి బుధవారం నష్టపరిహారం విడుదల చేయడంజరిగిందని మిగిలినవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు సిద్ధం





### - వరద నష్టపరిహారం కింద రూ.7 కోట్లు విడుదల
### - జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు,మేజర్‌న్యూస్:** వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి జిల్లాలో ఉన్న రెవెన్యూ పోలీస్ తదితరశాఖలో సమర్థవంతమైన టీం ఉండటం వల్ల సాధ్యమైందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. దెందులూరు మండలం పోతునూరులోని స్వరాజ్ భవన్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వటం ద్వారా ఎప్పుడు ప్రథమ స్థానంలో ఉంటున్నామన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించి రూ.7 కోట్లు సంబంధిత రైతుల ఖాతాలకు విడుదల చెయ్యడం జరిగిందన్నారు. చెరువులకు జరిగిన నష్టాన్ని పూడ్చి తిరిగి వాటిని వాడుకలోకి తీసుకు వస్తామన్నారు. మేమంతా ప్రజా సేవకులమని ప్రజలకు సేవలందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. వరదల సమయంలో చింతమనేని ప్రభాకర్ కృషి అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ జిల్లాలో వరదలను జిల్లా కలెక్టర్ సమర్థవంతంగా అధిగమించారన్నారు. గత ప్రభుత్వం పథకాల పేర్లు మార్చారు తప్ప పేదలకు చేసిన ప్రయోజనం లేదన్నారు. చంద్రన్నబీమాను పునరుద్ధరిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ,దెందులూరు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఆర్డీవో ఎన్ఎస్ కెఖాజావలి,ఎంపిడివో శ్రీలత, తాహశీల్దార్ సుమతి, స్థానిక నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్,నంబూరి నాగరాజు, బొప్పనసుధాకర్,లావేటి శ్రీనివాసరావు, నున్న లక్ష్మణరావు, బొడ్డేటి మోహన్ బాబు, మోతుకురి నరసింహ శోభన్ బాబు, గండి రాజా, తలారి దన్యకుమార్, జక్కుల జాన్ రాజు,రాము, సురేష్, పండు, సాంబశివరావు, పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాలకు చెందిన నాయకులు, మహిళలు, పలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రఘురామపై టిడిపి చర్యలు తీసుకోవాలి

### - ఎస్సీ న్యాయవాదుల నిరసన





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణంరాజు ఏలూరుపాడు అంబేద్కర్ ఫ్లెక్సీ వివాదంలో ఆయన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రంతో కూడిన ఫ్లెక్సీలు తొలగించడంపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఎస్సీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బండి సుందర రామ్మూర్తి ఆగ్రహంవ్యక్తంచేశారు, కులాల మధ్య విధ్వంసం సృష్టించే విధంగా రఘురాం కృష్ణంరాజు ప్రవర్తించడం మంచి పరిణామం కాదని వెంటనే పార్టీ నుండి ఎమ్మెల్యే పదవి నుండి సస్పెండ్ చేయాలని ఆయన కోరారు,బుధవారంఎస్సీ న్యాయ వాదులందరూ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ న్యాయవాదుల ఉపాధ్యక్షులు వడ్లపాటి ఆనందరాజు, బారాసోసియేషన్ జనరల్ సెక్రటరీ సరెళ బాలకృష్ణ, సీనియర్ న్యాయవాదులు వేదాల నాగరాజు, రావి దేవరాజు, జి పి సుదర్శన్ రావు, ఆర్ ప్రభాకర్ రావు, డి మోహన్ మూర్తి, వి కుమారస్వామి, సాల్మన్ రాజు, ఎం.ఆనంద్‌కుమార్, గణేష్ చక్రవర్తి, క్రరీ యోహాన్, కత్తుల సత్యనారాయణ,రత్న కుమార్, సత్య, బిందు, ఆశ, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు,

## చిన్న వెంకన్న ఆలయ ఈఓతో టిడిపి నేతల భేటీ



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎన్‌వి ఎస్ఎన్ మూర్తిని ఆయన కార్యాలయంలో బుధవారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులులంక సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను బహుమతిగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను,నాదెండ్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్‌గా కొడాలి వినోద్



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ముదినేపల్లికిచెందినటిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ కొడాలి వినోద్‌కు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి అధిష్టానం ఇవ్వడం పట్ల నియోజకవర్గ టిడిపి శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్ రావు, సర్పంచ్లు పరసా విశ్వేశ్వరరావు , జాస్తి రాజా , రాష్ట్ర రైతు నాయకులు పోసిన పాండురంగారావు పలువురు నాయకులు వినోద్ ను ఇంటి వద్ద కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

# మహిళలకు మాజీ మంత్రి పితాని ఆశీర్వచనాలు



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పెనుమంట్ర మండలం పొలమూరు గ్రామంలో అంగన్వాడి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మహిళలకు పూలు పండ్లు గాజులు నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

**- వైసీపీ కనుమరుగవటం ఖాయం-** జగన్మోహన్ రెడ్డి పార్టీ వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు రాజ్యసభ సభ్యులు పార్టీలు మారుతున్నారని త్వరలోనే వైసీపీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారుమాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ధ్వజమెత్తారు. పెనుమంట్ర మండలం పొలమూరు, మాముదూరు లో ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల కూటమి పాలన పురస్కరించుకుని ప్రజావేదికన నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు విజ్ఞాపన పత్రాలను అందుకున్నారు. 100 రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వంగా ప్రజల మన్నండ్లు పొందిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ప్రజా సమస్యలపై గళం మెత్తితే అక్రమంగా కేసులు పెట్టి కక్షపూరితమైన పాలన జగన్మోహన్ రెడ్డి చేశారని గత ప్రభుత్వంలో వాలంటీర్లు లేనిదే పింఛన్లు పంపిణీ చేయలేమని చెప్పుకొచ్చారని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాకర రాజేశ్వరరావు మాజీ సర్పంచ్ చింతపల్లి రామకృష్ణ ఎంపీటీసీ మచిరెడ్డ దుర్గ, సర్పంచ్ గూడూరి దేవేంద్రుడు, వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్ పాల సముద్రం గూడూరు మురళి, మాజీ ఎంసీ చైర్మన్ సాన బోయిన గోపాలకృష్ణ, తాసిల్దార్ వై రవికుమార్,ఇన్చార్జి ఎంపీడీవో రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో బాలికల భద్రత ఎంత?






### - జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్, జేసి తనిఖీ

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వసతి గృహాల్లో విద్యార్థినులు పడుతున్న కష్టాలు, అందుతున్న సౌకర్యాలు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సక్రమంగా అందుతున్నది లేనిది తనిఖీలు నిర్వహించవలసిన వారు సక్రమంగా నిర్వహించక పోవడంతో ఒక్కసారిగా బాధితులు వారి గళం విప్పారు.గత రాత్రి విద్యార్థినులు పడుతున్న కష్టాలపై సమాచారం తెలుసుకున్న జాతీయ మానవ హక్కులకమిషన్‌చైర్‌పర్సన్ విజయభారతి సాయిని బీసీ బాలికలకళాశాల హాస్టల్‌ని తనిఖీచేశారు. ఈ సమయంలో రెండు లీటర్ల పాలతో 52 మందికి అందిస్తున్నట్లు, రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉండడం మురుగునీరే తాగునీరుగా అందించడం, కుక్కల స్వైర విహారం చేయడంవంటివిషయాలపై విజయభారతికి విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.సంబంధించినఅధికారులకు నిర్వాహకు లకు తగు సూచనలు ఇచ్చి వెళ్లారు.సొంత బిడ్డల్లా విద్యార్థినులను చూసుకోవాల న్నారు.సమాచారం తెలుసుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను కలిశారు. ఇంటర్ డిగ్రీ బీటెక్ బిజీ చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వసతి గృహాలలోవారికి అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులగదులు, మరుగుదొడ్లు పాఠశాల అన్నిటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలకు నిరుపేదల పిల్లలు చదువుకోడానికి వస్తారు వారిని సొంత బిడ్డల్లా చదువుకునే లా ప్రోత్సహించాలని వసతి గృహాల అధికారులతో అన్నారు. ఈ తనిఖీల్లో శివన్నారాయణ రెడ్డి, సునీల్ కుమార్, జీవీఆర్కే ఎస్ఎస్ గణపతి, వెంకటేశ్వరరావు వినీల తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు బీసీ అగ్ర నేతలు పదవులకు
# రాజీనామా చేయడం దురదృష్టకరం

### - బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు 'గూడూరి'




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక ప్రెస్ క్లబ్ భవనము నందు జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గూడూరి వెంకటేశ్వరరావు సమక్షమున సమావేశం జరిగినది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, భీద మస్తాన్ రావు,ఆర్. కృష్ణయ్యలు రాజీనామాలు చేయడంపై విచారం వ్యక్తం చేశారు, రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం పేరుతో బీసీలకు రాజ్యసభలో మాట్లాడటానికి అవకాశం కల్పిస్తే వారు రాజీనామాలు చేయడం యావత్ బీసీలకు నష్టమన్నారు. బీసీ సంఘాలు అనేక సంవత్సరాలుగా చట్టస భలలో సంఖ్యాపరంగా బీసీలకుఅవకాశంకల్పించాలని ఉద్యమాలుచేపడుతుంటే వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకుంటున్నారు, రాష్ట్రంలో మూడు కోట్ల బీసీలకు తీరని నష్టం కలుగుతుందని ఆయన చాలా ఆవేదన వ్యక్తం చేశారు ,వీరి స్థానంలో నియమించబోయే ఏ రాజకీయ పార్టీ అయినా బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కండిబొయిన సుబ్రహ్మణ్యం,పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి మల్లాడి వెంకటేశ్వరరావు, నరసాపురంనియోజకవర్గ అధ్యక్షులు గుబ్బల నాగేశ్వరరావు, పాలకొల్లు నియోజవర్గ ప్రధాన కార్యదర్శి కుక్కలు సత్యనారాయణ,పాలకొల్లు మండల అధ్యక్షులు గుబ్బల వెంకట సూర్య నారాయణ ,పోడూరు మండల అధ్యక్షులు రాయుడు కృష్ణారావు, మొగల్తూరు మండలం సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ,బొక్క గంగాధర్,మండల సభ్యులు ముత్యాలరావు, మొగల్తూరు మండల సభ్యులు నిల్లా వీరభద్రరావు ,పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షులు, గాను బోయిన దుర్గారావు,మోటుపల్లి ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు,

## చిన్న వెంకన్న సేవలో నేషనల్ ఉమెన్ రైట్స్ కమిషన్ చైర్‌పర్సన్



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి బుధ వారం ఉదయం నేషనల్ హుమెన్ రైట్స్ కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి శాయిని విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయముఖ మండపం లో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను అందజేశారు.ఆలయ ఏఈవో నటరాజ్ స్వామివారి జ్ఞాపికను అందజేశారు.ఈక్రమంలోఆలయ సూపరిం టెండెంట్,స్థానిక ఎస్సై సుధీర్,ఆలయసిబ్బంది పోలేపల్లి శీను, మంగరాజు, వున్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానిక కొప్పిశెట్టి వారి వీధిలో గణపతి నవరాత్రులు అత్యంత వైభవముగా నిర్వహించారు.లోక కళ్యాణార్థం గణపతి హెూమాన్ని వేద పండితులచే వేద మంత్రో చ్చారణలతో కమిటీ సభ్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు అలాగే దాతల సహకారంతో వివిధ రకముల పిండి వంటకాలతో 2500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం సాయంత్రం 4గంటలకు స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని వినాయక ఫ్లవర్ డెకరేషన్ గువ్వల నాగబాబు ఆధ్వర్యంలో విశేష సుగంధబరత పుష్పమాలికులతో స్వామివారి వెనుక భాగములో కలశము ముందు భాగంలో గజరాజుల అలంకారాలుతో అలంకరించిన వాహనంపై గణనాధుని ఉంచిపూజలు చేసి హారతులు ఇచ్చారు.అనంతరం గ్రామ పురవీధులలో చిత్ర విచిత్ర వేషాలతో,దేవతా మూర్తుల అలంకారాలతో,డీజే సౌండ్ సిస్టంతో,కుర్ర కారు డ్యాన్సులతో, ఊరేగింపు మహెూత్సవాన్ని పోలీసు వారి నిఘాతో కమిటీ సభ్యులు పర్యవేక్షణలో నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని టెంకాయలుసమర్పించిహారతులుఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు దగ్గరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.

## డా.చినమిల్లికి శుభాకాంక్షలు తెలిపిన కాపు సంఘం నేతలు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందినప్రముఖ వైద్యులు, విద్యావేత్త,వైయన్‌కళాశాలకార్యదర్శిడాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు రాయల్ క్లబ్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.

ఈ సందర్భంగా బుధవారం కాపు సంఘం నేతలు ఆయన నివాసంలో కలిసి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు. కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ కౌన్సిలర్, కోటిపల్లి సురేష్, తమ్మిశెట్టి బాబ్జి, గుగ్గిలపు మురళి, మేడిది రాము, చెన్నా రమేష్, చిట్టూరికృష్ణ,దేవిమూర్తి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## బేస్ బాల్,సాఫ్ట్ బాల్ జిల్లా జట్లు ఎంపిక



**పెదవేగి,మేజర్‌న్యూస్:** 14,17 ఏళ్ళ విభాగం ఉమ్మడి జిల్లాజట్లు ఎంపిక పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో బుధవారం నిర్వహించారు. 14,17ఏళ్ళ విభాగంలో నిర్వహించిన సాఫ్ట్బాల్, బేస్బాల్ బాల, బాలికల జిల్లా జట్ల ఎంపిక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 360మంది విద్యార్థులు హాజరయ్యారని, ప్రతిభ ఆధారంగా జిల్లా జట్లను ఎంపిక చేశామని గురుకుల విద్యాలయం ప్రిన్సి పాల్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. 14ఏళ్ళ విభాగం బాల, బాలికలు,17 ఏళ్ళ విభాగం బాల, బాలికలతో జిల్లాజట్లను ఎంపిక చేశామని ఆయన చెప్పారు. వ్యాయామోపాధ్యాయులు' కె.జయరాజు ఎం.నరసింహరాజా, వి.వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మార్చి లోపు ఇళ్ళ నిర్మాణాలు పూర్తికావాలి



**పెదవేగి,మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాది మార్చినెలాకరులోపు నిర్మాణంలో ఉన్న ఇళ్ళన్నీ పూర్తి కావాలని పెదవేగి ఏఈ నాగరాజు అన్నారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అన్ని ఇళ్ళు పూర్తి చేయాలని, దీనిపై ఈనెల 28వ తేదీన ప్రతి గ్రామంలోనూ సమావేశాలు ఏర్పాటు చేసి, ఇళ్ళ నిర్మాణాలపై చేపట్టాల్సిన అంశాలపై సమీక్షించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉంటూ ఇళ్ళ నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంఈవోలు సీహెచ్. బుధవాస్, వి.అరుణ్కుమార్, ఏపీవో హేమలత, అంగన్వాడీ సూపర్వైజర్ సీహెచ్ పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అప్పారావు పేటలో పొలం పిలుస్తోంది

**- రైతుల సంక్షేమమే కూటమి ధ్యేయం :**
**బొలిశెట్టి శ్రీనివాస్**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** పంట బుకింగ్, ఖరీఫ్ పంటకాలానికి అన్ని రకాల ఎరువుల నిల్వలు పెంటపాడు మండలంలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ఎలుకల నియంత్రణ చర్యలు తీసుకున్నామని పొలంబడి కార్యక్రమం సెప్టెంబర్ 24వ తేదీ నుండి మొదలుపెట్టి ప్రతి మంగళ బుధవారాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం వంటి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. సిసిఆర్సి కార్డులు పెంటపాడు మండలంలో 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి 9150 సిసిఆర్సి కిట్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు 8263 సీసీఆర్ సి కార్డులు కౌలు రైతులకు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. 2024 -25 వ సంవత్సరానికి సంబంధించి కౌలు రైతులకు రైతు మిత్ర గ్రూపులు జాయింట్ లైబిలిటీ గ్రూపుల ద్వారా ఇప్పటి వరకు 470.40 లక్షల రూపాయలు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సుబ్బారావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, ఆడప ప్రసాద్, పుల్ల బాబి, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్, గంధం ఏడుకొండలు, పట్టణ తెలుగుదేశం నాయకులు గొర్రెల శ్రీధర్, వీరితోపాటు మార్కెట్ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నా కుమార్తెని బ్రతికించండి

**- దాతలు సహకరించి ప్రాణాన్ని కాపాడండి**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను చెందిన గుండె పల్లి నాగ రమేష్ కుమార్తె మధుప్రియ బ్రెయిన్ ఇన్ఫెక్షన్తో అస్వస్థకు గురైంది. మొదట తణుకు ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించి పరిస్థితి విషమంతుడంతో వైద్యులు సూచనతో హైదరాబాద్ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు.తనకుమార్తెకు ఆపరేషన్ అవసరమవుతుందని దానికి 15లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలియజేశారు. హైదరాబాదులోనే చిరుద్యోగిగా జీవనం చేస్తున్న రమేషు వైద్యం చేయించలేని పరిస్థితిలో దాతలు సాయం అందిస్తే తన కుమార్తెను బతికించు కుంటాననీ వేడుకున్నారు. రమేష్కు సాయం చేయదలచినవారు 9014122544కు ఫోన్‌పే చేయాలని కోరుకుంటున్నాము.

## భూపరీక్ష నమోదు కార్డు సిఫారసు ఎరువులే వాడాలి

**- ఏడిఏ జి వెంకటమణి**



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** భూపరీక్ష హెల్త్ కార్డులు సిఫారసు చేయబడిన ఎరువులు మాత్రమే వినియోగించాలని వ్యవసాయశాఖఏడిఏ జి.వెంకట మణి అన్నారు .మండలంలో శ్రీహరిపురం,సింగరాయ పాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ నిర్వహించింది.ఈసందర్భంగాప్రకృతి వ్యవసాయ శాఖ విభాగం ఇంచార్జి గౌతమ్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యంలో వ్యవసాయం చేయుటకు రైతు సోదరులకు సూచనలు సలహాలు ఇస్తున్నామన్నారు. ఏవో బి వేణుమాధవ్ మాట్లాడుతూ వారంలో 2రోజులు మంగళవారం,బుధవారాల్లో అధికారులు రైతులతో సమావేశమై సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు క్రాంతికుమార్ ,మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సతీష్ కుమార్,టిడిపి నియోజకవర్గకన్వీనర్‌వీరమల్లు నరసింహారావు,సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే తిరుపతి లడ్డు వివాదం

**- చంద్రబాబు పాస్టర్లతో సమావేశం పెట్టలేదా?**
**- పవన్ కళ్యాణ్ క్రిస్టియన్ అమ్మాయిని వివాహం చేసుకోలేదా?**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హిందువులకు,ముస్లిమ్ లకు, క్రైస్తవులకు సమానంగా గౌరవించి సమానంగా గౌరవ వేతనాలు ఇచ్చి అన్ని మతాలవారికి గౌరవం తెచ్చారని నేషనల్ దళిత చేసి చైర్మన్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెరికే వరప్రసాదరావు పేర్కొన్నారు. ఎవరో అధికారులు, కాంట్రాక్టర్లు చేసిన తప్పునకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన, వైఎస్ఆర్సిపి మీద రుద్దటం చాలా తప్పు అని, సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి ముఖ్యమంత్రి చంద్రబాబును క్షమించడని అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి లడ్డు తయారు చేసే కేంద్రంలో శుద్ధి చేయటం మంచి పరిణామమే కానీ శుద్ధి చేసే టిడిపి, జనసేన నాయకులు మనసులు శుద్ధి చేసుకోవాలని హెచ్చరించారు. ఇది భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉందని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరి కె వర ప్రసాదరావు తీవ్ర ఆగ్రహంవ్యక్తం చేశారు. సాక్షాత్తు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌క్రిస్టియన్ అమ్మాయిని వివాహం చేసుకున్నారని, ఓట్ల కోసం ఎన్నికలకు ముందు చర్చిపాస్టర్లతో చంద్రబాబు సమావేశాలు నిర్వహించ లేదా అని ప్రసాదరావు ప్రశ్నించారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల వెల్లువ

**- మంత్రి పార్థసారథి పర్యటనలో చెక్కులు అందచేత**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు మండలం పల్లెర్ల మూడి గ్రామంలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రికి పలువురు వరద బాధితుల సహాయానికి గాను ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించారు.

నూజివీడు పట్టణంలోని టిడిపి నాయకులు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1.26 లక్షల చెక్కును రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి అందించారు. సీతారాంపురం గ్రామ పెద్దలు తరపున1.45లక్షలు రూపాయలవిరాళం చెక్కును మంత్రికి అందజేశారు. అదే విధంగా స్థానిక రాము అనే వ్యక్తి రూ.25 వేల రూపాయల చెక్కును మంత్రి కొలుసు పార్థసారధికి అందజేశారు. ఈ సందర్భంగా విపత్తు సమయంలో మానవత్వంతో స్పందించి సామాజిక బాధ్యతతోవిరాళం అందజేసిన అందరిని మంత్రి అభినందించారు.

## గ్రామ సచివాలయాల పరిధిలో పొలం పిలుస్తుంది



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** గ్రామ సచివాలయాల పరిధిలో బుధ వారం పొలం పిలుస్తుంది కార్యక్ర మాన్ని వ్యవసాయ అధికారి ఉషా రాణి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు ఉషా రాజకుమారి, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. ఇదే క్రమంలో రైతులకు ధాన్యం కొనుగోలు విషయమై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురురైతులు ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకించిన కొన్ని సహకార సంఘాలలో సిబ్బంది రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొనిలోడుఒక్కింటికి రూ.1,000నుంచి రూ2,000 వరకు అదనపు మొత్తాలను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే విధంగా ధాన్యం తరలించేందుకుఅక్కడ రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యం కన్నఎక్కువ,తక్కువ సామర్థ్యంగల వాహనాలను తరలించి, దానికి సైతం రవాణా వాహనం సామర్థ్యం ఆధారంగా అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన నాయకులు, రైతు ప్రముఖులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి సోకకుండా జాగ్రత్తలు పాటించాలి




**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** హెచ్ఐవి సోకకుండా తగు జాగ్రత్తలు పాటించి వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ క్లస్టర్ లింక్ వర్కర్ సిహెచ్ నాగలక్ష్మి అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ లైంగిక సంబంధాలు, సురక్షితంకానీసూదులు సిరంజీలు వాడడం,సురక్షితం కానీ రక్తం ఎక్కించడంద్వారా ఈవ్యాధులు సోకుతా యన్నారు. తల్లిదండ్రుల నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకుతుంది అన్నారు. టీబి వ్యాధిపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జగదీశ్వరి, సచివాలయ మహిళా కార్యదర్శి విశాలాక్షి ,ఆశ వర్కర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ముఖ్యం

**- ఎమ్మెల్యే నాయకర్**



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం,జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యముగా భావించి పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మండలంలోని కొత్త నవరసపురం గ్రామంలో"ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 100 రోజుల్లో పేదలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5 లతోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ప్రారంభం,నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతు మెగా డీఎస్సీతో 16437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీని చేపటడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులు భద్రత కలిపించారు.ప్రతి నెల ఒకటో తరికునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ పొత్తూరిరామరాజు,ఈద జగ్గివన్ రావు,ఈద దేవానందం,ఈద రాజ్ పండు ఈద రత్నం ప్రసాద్, దిపాటి నాగేశ్వరరావు, ఈద జోన్సీ, దండే ధన కుమార్,ఈద జాన్ కేనడి ఈదకృపానందం, సుంకర శ్రీరామ చంద్రమూర్తి, అందే నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే జీవితం సుఖమయం

**- ఏఎస్‌పి మురళీకృష్ణ**



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** విద్యార్థులు నాలుగు సంవత్సరాలు ఇష్టపడి చదివితే జీవితమంతా సుఖంగా ఉండవచ్చునని, మంచి ఉద్యోగం సంపాదించి సమాజంలో గౌరవంగా బ్రతకవచ్చునని అడిషనల్ సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ బి మురళి కృష్ణ అన్నారు. బుధవారం శ్రీ సూర్య కళాశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సునిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగం సంపాదించాలంటే డిగ్రీ తప్పనిసరి అని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రోడ్ సేఫ్టీ విషయానికి వస్తే తల్లిదండ్రులు ఎవరూ విద్యార్థులకు మోటార్ సైకిల్ ఇవ్వరాదని, అలా చేస్తే పిల్లల భవిష్యత్తు వారే నాశనం చేసుకున్న వారు అవుతారని తెలిపారు. ఈ సదస్సులో నరసాపురంటౌన్‌సీఐ బియాదగిరి,టౌన్ ఎస్ఐ జయలక్ష్మి, కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ ,డిగ్రీ ప్రిన్సిపల్ పి.పుల్లారావు ,డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపాల్ టి. కృష్ణ గుప్తా, అకడమిక్ అడ్వైసర్ బోయి రామచంద్రారెడ్డి,డాక్టర్ ఫాజల్,డాక్టర్ జానకి రామ్,డాక్టర్ ఏఆర్‌యస్‌కుమార్,కడలి త్రిమూర్తులు పాల్గొన్నారు.

# వరి సాగులో అధికారుల సలహాలు పాటించాలి

**- వ్యవసాయ శాఖ ఏవో శామ్యూల్ జాన్సన్**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** వరి సాగులో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి రైతులు అధిక దిగుబడి పొందాలని వ్యవసాయ శాఖ మండల అధికారి సామ్యూల్ జాన్సన్ అన్నారు. బుధవారంమండలంలోని కొత్త నవరసపురం సచివాలయంలో వరిసాగు పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ ఈదా జగజీవన్ రావ్ అధ్యక్షత వహించారు. ఏవో మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు తగిన మాతాధిలో వాడటం వల్ల దిగుబడులు అధికంగా రావడంతో పాటు, పెట్టుబడి కూడా బాగా తగ్గుతుందని అన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ పాడి రైతులకు సబ్సిడీపై దాన, కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆదిమూలపు వెంకటేశ్వరరావు, వీఏఏ సుధారాణి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వడలిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** వడలి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ శ్రీమతి కాసాని విజయలక్ష్మి గారి అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంమరియు స్వర్ణాంధ్ర@2047 గ్రామసభ జరిగినది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 100రోజులపాలనలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ, ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 ఆవశ్యకతను వివరించి ప్రజలందరూ ముఖ్యంగా యువత భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ఎలా ఉండాలనుకుంటున్నారో క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని కోరారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ-2024 కార్యక్రమాల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ స్వచ్ఛతా హి సేవ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దొడ్డిపట్ల నాగూర్,గ్రామ ఉపసర్పంచ్ నరేష్ , పంచాయతీ పాలకవర్గ సభ్యులు మేక శివయ్య, కంకిపాటి శ్యాం బాబు , తోట ఆదియ్య , చలుమూరి పార్వతి,ఎంపిటిసి -1 రెడ్డి గణేశ్వర రావు ,గ్రామటిడిపి,బిజెపి,జనసేన నాయకులు,పంచాయతీ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ,డ్వాక్రా సిబ్బంది, డ్వాక్రా మహిళలు,అంగన్వాడీసిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ విద్యాలయ విద్యార్థులచే
# రూ.50వేల విరాళం ఎమ్మెల్యేకు అందజేత



**భీమడోలు,మేజర్ న్యూస్ :** గుండుగొలను శ్రీ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ సేవా గుణాన్ని మరొక మారు చాటుకున్నారు. గతంలో పలుమార్లు సేవా కార్యక్రమాల కోసం లక్షలాది రూపాయల విరాళాలు సేకరించి అందించిన ఘనత విద్యార్థులకు ఉంది. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పాఠశాల కరస్పాండెంట్ జి.సురేష్ చొరవతో విద్యార్థులు ముందుకు వచ్చారు. విద్యార్థులతో పాటు పాఠశాలలో పనిచేసే సిబ్బంది ఒకరోజు వేతనాన్ని, యాజమాన్యం మరికొంత మొత్తాన్ని కలిపి మొత్తంగా 50వేల రూపాయల విరాళాన్ని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజుకు ప్రముఖుల సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ శాసనసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సేవా గుణాన్ని, వారిని చైతన్య పరుస్తున్న పాఠశాల కరస్పాండెంట్ జి సురేష్, పాఠశాల యాజమాన్యాలను శాసనసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## కుక్కునూరు తహసీల్దార్‌గా రమేష్ బాబు



**కుకునూర్,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా కుక్కునూరు మండలానికి నూతన తాసిల్దారుగా రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్ పరంగా ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని వారు అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పనతో అభివృద్ధి పరుస్తామనిమాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. బుధవారం మార్టేరు శివరావుపేట నెగ్గిపూడి వనంపల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాల భవనాలను రూ62.65 లక్షలతో నిర్మించిన భవనాలను ప్రారంభించారు. మార్టేరు శివారు శివరావుపేట ప్రాథమిక పాఠశాల13 .48 లక్షలు తో నాడు నేడు లో నిర్మించిన భవనాన్ని, నెగ్గిపూడి ఎస్సీ ఏరియాలో 17. 85లక్షల వ్యయంతో నిర్మించిన పాఠశాల భవనాన్ని వనం పల్లి లో 17.85 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని మాజీ మంత్రి పితానీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉంగరాల నాగేశ్వరరావు, సర్పంచ్ ఎం. దుర్గ, కడలి వెంకటేశ్వరరావు కె బాలాజీ వను కుమార్. చిర్ల బాలాజీ రెడ్డి, తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, కోణాల శ్రీనివాసరెడ్డి కర్రీ అచ్యుతరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చరిత్రపై అవగాహన కలిగి ఉండాలి



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక వై.వి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల నందు డిపార్ట్మెంట్ ఆఫ్ హిస్టరీ అధ్యాపకులు ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చరర్‌ని ఆహ్వానించడం జరిగిందని కళాశాల అధ్యాపకులు డాక్టర్ హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బి. ప్రకాశం మాట్లాడుతూ చరిత్ర పట్ల విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగిఉండాలనిఅప్పుడేచరిత్ర సాంస్కృతి,సాంప్రదా యాలు పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని, మరియు చరిత్రలో సామాజిక సాంఘిక ఉద్యమాలు వాటి ప్రాముఖ్యత గురించి యువత తెలుసుకోవాలని ఆయన కోరారు. అంతేకాకుండా భారత్ స్వాతంత్ర ఉద్యమాల్లో గాంధీ పాత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి విద్యార్థి నడుము బిగించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించటం గమనార్హం అనంతరం ముఖ్య అతిథులు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి.ఉదయభాస్కర్, డాక్టర్ హరి ప్రసాద్ ఇరువురినిదుస్సాలువాతోసత్కరించారు.ఈ కార్యక్రమంలో బి.వేదాంతం, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## లాభసాటి సాగు దిశగా ప్రభుత్వం అడుగులు

**- వ్యవసాయశాఖ జేడీ హబీజ్ బాషా**



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి అనువుగా లాభసాటి సాగు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోం దని జిల్లా వ్యవసాయాధికారి ఎస్కే. హబీజ్ బాషా అన్నారు. పెదవేగి మండలం వేగివాడ, ముందూరు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హబీబ్ భాషా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్మలను వివరించారు.

పెట్టుబడికి తగ్గ రాబడి సాధించినప్పుడే రైతులు ఆర్థికంగా బలపడతారని, దీన్నిదృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వేగవాడ గ్రామనర్సంగ్ పంది ప్రభావతి సూర్యచంద్రరావు, వ్యవసాయశాఖ ఏడీలు వై.సుబ్బారావు, శైలజ, మండల వ్యవసాయాదికారి ఎం.ప్రియాంక, ఉద్యానశాఖాధి కారి రత్యమాల, కొనకళ్ళ శివమణి, వివిద శాఖాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జనసేన బర్మా ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి గోపాలపురం గ్రామ శివరు ఈదర అడ్డా రోడ్డు వద్ద వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా బుధవారం నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్మా మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన తిరుమల తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి వాడి,భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ముక్కు మహేష్, సముద్రాల రవి,సువర్ణ బాబు,అన్నమానేటి రమేష్,రాము సాయి కిరణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి శాశ్వత భవనాలు నిర్మించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సిపిఎం శాఖ మహాసభల ప్రక్రియలో భాగంగా స్థానిక పార్టీ విద్యార్థి శాఖా మహాసభ జరిగింది. ఈ సభకు దుర్గా ప్రసాద్ అధ్యక్షతన వహించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాయకులు కె.లెనిన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం అయిన ఏలూరులో డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. దశాబ్దాల పోరాటాల ఫలితంగా ఏలూరులో డిగ్రీ కాలేజీకి అనుమతులు వచ్చిందన్నారు. అప్పటినుండి ఇప్పటికి జూనియర్ కాలేజీ గదులలోనే అడ్జస్ట్ చేసి, డిగ్రీ విద్యార్థులకు క్లాసులు బోధిస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో కాలేజీ గ్రౌండ్లో చెట్టు కింద క్లాసులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో రాజేశ్వరి,దుర్గా, రాజా,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకుల మృతి ఉద్యమానికి ఎంతో నష్టం

### - సిఐటియు జిల్లా కార్యదర్శి రాజా రామ్ మోహన్ రాయ్

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** సిఐటియు పట్టణ కార్యదర్శి కార్మిక వర్గ నాయకుడు పొన్నాడ రాము,సిఐటియు సీనియర్ నాయకులు వంకల రాములు మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటుఅని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజా రామ్మోహన్ రాయ్ అన్నారు. స్థానిక మీరా స్మారక గ్రంథాలయంలో మంగళవారం రాత్రిసంస్మరణ సభ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభకు సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పుట్టివారి కుటుంబాలు జీవనాధారం కోసం చిన్న తనంలోనే నరసాపురం ప్రాంతంలో స్థిరపడ్డారన్నారు.పొన్నాడ రాము 12ఏళ్ళ వయసు నుండి అటుకులు మిల్లులో రోజువారి అర్ధ రూపాయి జీతానికి కార్మికుడిగా జీవనం సాగించారని అన్నారు.నరసాపురం పట్టణంలో రైస్ మిల్లు బజార్ జట్లు హమాలీ కార్మికులకు నాయకుడిగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఆశ అంగన్వాడి మిడ్‌డే మీల్స్‌మున్సిపల్ రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగులుసమస్యల



మీద జరిగే ఉద్యమాలలో రాము తనదైన పాత్రను పోషించారన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవురు పెద్దిరాజు,అల్లూరి సాంస్కృతిక కేంద్రం నిర్వాహకులు బాబు శ్రీ,మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వామి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, సిఐటియు జిల్లాఉపాధ్యక్షుడు తెలగం శెట్టి సత్య నారాయణ, చార్మినార్ ప్రసాద్ తదితరులు పొన్నాడ రాము, వంకాల రాములు చేసిన కృషిని కొనియాడుతూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నోముల కొండ, కోడారి బద్రి, పొన్నాడ మల్లేష్,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్, దొంగతనాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన అగిరిపల్లి పెద్ద కొట్టాయం సెంటర్లో ఎస్ఐ కె.శుభశేఖర్ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు,దొంగతనాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ సెంటర్లో దుకాణ యజమానులు తమ దుకాణాల ముందు రోడ్డు మార్జిన్లో టికొట్టులు, తోపుడు బండ్లు తదితరఏవిధమైన వాటిని ప్రోచాహించా కూడని, ద్విచక్ర వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ నిల్పిట్రాఫిక్ సమస్య కాకూడదని తెలిపారు. సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నామైతే కఠినచర్యలువుంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో వ్యాపారస్తులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27న జరిగే రాష్ట్ర రైతు సదస్సును జయప్రదం చేయండి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** ఈనెల 27న ఉదయం 10 గంటలకు ద్వారకాతిరుమలలోని శ్రీకృష్ణ యాదవ కళ్యాణ మండపంలో జరుగుతున్న రాష్ట్ర రైతు సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. బుధవారం ఏలూరు అన్నే భవనంలో జరిగిన రైతు సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో అయన మాట్లాడారు .అన్ని పంటల రైతులందరూ రాష్ట్ర సదస్సులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 27,28,29 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## డ్రైవర్లుగా ప్రమోషన్ - ఇంక్రిమెంట్లు నిల్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ వర్కర్స్ 8 మంది ఇంజనీరింగ్ సెక్షన్‌లో ఒకరు మొత్తం తొమ్మిది మందికి డ్రైవర్లుగా ప్రమోషన్ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయిన ఇంక్రిమెంట్లు ఇవ్వలేదని పెరిగిన శాలరీ ఇవ్వడం లేదని ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శిఏ. అప్పలరాజు కమీషనర్‌ను కలిసి విన్నవించారు.

కమిషనర్ ఎఫ్.1 గుమస్తాను పిలిచి డ్రైవర్స్ గా ప్రమోషన్ ఇచ్చిన 9 మందికి ఇంక్రిమెంట్లు ఇంతవరకు ఇవ్వకపోవడం సరైనది కాదని, తక్షణమే 9 మందికి ఇంక్రిమెంట్స్ చేయాలని, పెరిగిన వేతనాలు చెల్లించాలని ఆదేశించి నట్లు అప్పలరాజు తెలిపారు. కమిషనర్‌కు తెలపగా పరిశీలించిచర్యలు తీసుకుంటామని తెలిపి నట్లు పేర్కొన్నారు. కమిషనర్ను కలిసిన వారిలో యూనియన్ కార్యకర్తలు డి.అప్పారావు,ఏ.శేఖర్,పి.ప్రసాద్,పి. వెంకటేశ్వరరావు, జి.అప్పారావు,ఏ.బి.ఆంథోనిపాల్,గోవిందు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన

### - 'ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజిబాబు



**వీరవాసరం /భీమవరం,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో కూటమి ప్రభుత్వం వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ త్వరలోనే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచితంగా మూడు వంటగ్యాస్‌సిలిండర్లుఅందిస్తామని, చంద్రబాబు, పవన్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వ పనితీరును వివరించి స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ టివి సారథి, శాంతిప్రియ, వీరవల్లి దుర్గాభవాని, ఎంపీటీసీ కోడి ఆదిలక్ష్మి, వీరవల్లి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, ఎఎంసి మాజీ చైర్మన్ ఇందుకూరి రామలింగరాజుపాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సాంకేతిక శిక్షణా తరగతులు

### - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు బుధవారం ఖరీఫ్ సీజన్2024-25 ధాన్యం కొనుగోళ్ళు సన్నద్ధత పై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖరీఫ్ ధాన్యం అమ్మడానికి రైతులకు వారికీ నచ్చిన రైస్ మిల్లును ఎంపిక చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఏ రైతు తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవలసిన అవసరం లేదన్నారు. రైతు సేవా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని, రైతు సమక్షంలో వారి గ్రామంలోనే రైతు సేవా కేంద్రాల ద్వారాధాన్యం కనీస మద్దతు ధరకు రైతులు తమ ధాన్యమును విక్రయించు కోవచ్చునని తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2024-25 కు గాను సాధారణ ధాన్యం రకమునకు ఒక క్వింటాల్ కు రూ.2,300, గ్రేడ్- ఏ ధాన్యం రకమునకు ఒక క్వింటాల్ కు రూ.2,320 గా కనీస మద్దతు ధరను ప్రభుత్వంచే నిర్ణయించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 26వ తేదీ తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 27వ తేదీ భీమవరం, సెప్టెంబర్ 28వ తేదీ నరసాపురం డివిజన్‌లోని ఆర్ఎస్‌కే సిబ్బందికి శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, డీఎస్ఓ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం.నాగరాజు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలు సందేశాత్మక పాటలు పోటీల విజేతలకు బహుమతులు


**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎస్పీ బాలసుబ్రాహ్మణ్యం 4వ వర్ధంతి, ఉన్నవ లక్ష్మీనారాయణ 66వ వర్ధంతి సందేశాత్మక పాటలు పోటీ, బాలు పాటల స్వరాంజలి జరిగింది. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, హేలాపురి సింగర్స్ కమిటీల ఆధ్వర్యంలో నవ చైతన్యం కార్యక్రమంలో భాగంగా సాహిత్య మండలిలో బాలు పాడిన సందేశాత్మక సినీ పాటల పోటీ జరిగింది. కార్యక్రమంకు హేలాపురి సింగర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్. రవి స్వాగతం పలికారు.

ముందుగా మాలపల్లి నవలారచయిత అభ్యుదయ వాది ఉన్నవలక్ష్మీ నారాయణ చిత్రపటానికి నవచైతన్యం కమిటీ కన్వీనర్కూచిపూడి సత్యనారాయణ, ఎస్పీ బాలసుబ్రమణ్యం చిత్రపటానికి హేలాపురి సింగర్ ఎం.శ్రీవల్లి పూలమాలలు వేశారు. కార్యక్రమానికి ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు హేలాపురి బాలోత్సవం కమిటీ పెద్దలు వి జిఎంవిఆర్ కృష్ణారావు, ఎస్ కస్తూరి రావ్, శ్రీహరికోటి దేవరకొండ వెంకటేశ్వర్లు గుబ్బల నాగేశ్వరరావు,



సాయిచమండలి కార్యదర్శి పి పురుషోత్తం, పి. రవీంద్ర, మేతర అజయ్ బాబు, ఎస్ శ్రావణి కుమారి, ఎం మిల్టన్, కె. శ్రీనివాసరావు, పెరియార్ అంబేద్కర్ పూలే,సందేశాత్మక సినీ పాటలు పాడిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు కమిటీ సభ్యులు అందజేశారు.

## సింగల్ విండో ద్వారా అందిన దరఖాస్తులు పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పరిశ్రమల ఏర్పాటుకు సింగల్ విండో ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్విమాట్లాడుతూప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 110మందిఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. జిల్లాలో తక్కువ పెట్టుబడితో అధిక ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిశ్రమలకు ప్రోత్సహిస్తూ, పారిశ్రామికాభివృద్ధికి అధికారులు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ఆదిశేషు,మత్స్య శాఖ జేడీ నాగలింగాచారి, ఉద్యానవనాలుశాఖ డిడి మోహనరావు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్ బాబ్జి,ఎల్డిఎం నీలాద్రి,నాబార్డ్ డిడిఎం అనిల్ కాంత్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లక్ష్యాలు నూరు శాతం పూర్తి చేసేందుకు కృషి

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు మండలంలో గృహ నిర్మాణ నిర్ణీత లక్ష్యాలు నూరుశాతం పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు.. 2019 -24 ఆర్థిక సంవత్సరాల మధ్య మంజూరై నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న లబ్ధిదారులను చైతన్య పరిచేందుకు ప్రభుత్వం ఈనెల 28వ తేదీన మన ఇల్లు మన కుటుంబం అవగాహన సదస్సును ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గ్రామాల వారీగా లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక అధికారులు నియామకం చేశారు. ఈ క్రమంలో భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గృహ నిర్మాణ సంస్థ ఇంచార్జ్ సహాయ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావుతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల పరిధిలో సదరు కాలంలో 82 శాతం గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకను 195 గృహాలు బేస్మెంట్ స్థాయి. 132 గృహాలు లింటల్ స్థాయి, 60 గృహాలు రూఫ్ స్థాయి,43 గృహాలు స్లాబులు వేసిన స్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో




ప్రభుత్వం వచ్చే సంవత్సరం మార్చినెల2025 సంవత్సరంకి నిర్మాణాలు పూర్తి అయ్యేవిధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పండిట్ దీన దయాళ్ జయంతి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే. శ్రీ పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి జరిగింది,బోడా కనకరాజు నివాసము వద్ద,బిజెపి పాలకొల్లు పట్టణశాఖ ఆధ్వర్యంలోఘననివాళులుఅర్పించారు,ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ శ్రీ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ యొక్క సేవలను కొనియారడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి ఈశ్వర్ . బిజెపి సీనియర్ నాయకు లు కొల్లి నరసింహమూర్తి, అడ్డాల తులసి వీర దాసు, బొక్క నరసింహమూర్తి ,పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లి కొండా ప్రసాద్, బైలాస్ శ్రీధర్ సత్య జిత్తు , ఏలూరు గౌరీ తదితరులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమం అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మొక్కలు నాటారు,

## 100 రోజుల కూటమి ప్రగతి : టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భీమడోలు మండలం సూరప్పగూడెం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అంటూ కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన విజయాలపై ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని వివరించారు. మెగా డిఎస్సీ, అన్న కాంటీన్లు, పించన్ల పెంపు, లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, 1వ తేదీనే పించన్లు ,ఉద్యోగులకు జీతాలు వరదలలో దెబ్బతిన్న వారికి వరి ఆశలకణుగుణంగా పాకేజీ ఇవ్వడం వంటివి చేశారన్నారు. త్వరలో ఒక్కొక్క హామీ అమలు దిశగా ముందడుగు వేస్తుమదని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరిబత్తిన వీరవెంకట సత్యన్నారాయణ ,కరణం పెద్దిరాజు, పట్నాల వెంకటేష్ బాబు, యడ్లపల్లి రామకృష్ణ, శేషపు శేషగిరి, కమ్మ పద్మ, పంతుల గంగాధరం, నేలప్రోలు వెంకటేశ్వరరావు,వెజ్జు కొండలరావు, వెజ్జు సూర్యకుమారి, కర్రి త్రిమూర్తులు, సాయి, బుర్రా నాగరాజు, మేడపాటి వంశీ కృష్ణ, గంధం రాంబాబు,పంతుల లక్ష్మణ్, ఆలపాటి రామారావు, ఆలపాటి బాబ్జీ ఎన్‌డిఏకూటమినాయకులు,సభ్యులు,అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపుమేరకు ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు అయినందువల్ల ప్రభుత్వం ఇచ్చినహామీలనుఅమలు చేయాలని గుర్తు చేసే విధంగా థాలి బజావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వింతా సంజీవ రెడ్డి మాట్లాడుతూ మేము ఏమి కొత్తగా అడగడం లేదు ఎన్డీఏ కూటమితో అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారం చేపట్టారు మరి ఎక్కడ అమలు చేశారు.? అని ప్రశ్నించారు. ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్, మాజీ చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన నిలబడే పార్టీ. కూటమి ప్రభుత్వం గెలిచిన మరుక్షణమే రోడ్లు పోస్తామని హామీ ఇచ్చి వంద రోజులు అయిన ఇచ్చిన మాటలను గాలికి వదిలేసి గత ప్రభుత్వం మాదిరిగానే హంగు ఆర్భాటాలకు ప్రచారాలకు ఇచ్చే ప్రాధాన్యత ప్రజల సంక్షేమ పై లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గౌతు సత్యేంద్ర బాబు , మద్దాల ప్రసాద్, ఏలూరు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఆలపాటి నరసింహమూర్తి, మరిది కృష్ణ, బొద్దు నోబెల్, పెద్దిరెడ్డి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలి

### - థాలీ బజావో అంటూ జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ ధర్నా

**భీమవరం,మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ హామీలను వెంట నే అమలు చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా 'థాలీ బజావో' కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు మేరకు భీమవరం జిల్లా కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు 'థాలీ బజావో' అంటూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. హరికుమార్ రాజు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం 6 హామీల్లో ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదని, హామీలను మార్చిపోవడానికే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజలను పక్క దోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారినీడి బాబ్జి, మరియు భీమవరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అంకెం సీతా రామ్ ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు .సోము నాగ కేశవబాబు, యూత్ కాంగ్రెస్ భీమవరం అధ్యక్షులు బోణం రవికుమార్,ఉండినియోజకవర్గంమాజీ ఎంపీపీ గోపాలకృష్ణం




రాజు, ఉండీ నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ బోరడ. గౌరీ నాయుడు, హనుమంత్, సాగర్, సోడదాసి గంగయ్య, జి.సుబ్రహ్మణ్యం, కాకర రాజ్ కుమార్, యాడ్ల శివాజీ, అర్జున్ రావు, మోకా శ్రీనివాస్, ఎ.వి. రామరాజు, దుండి రవివర్మ, తేజ, రత్నమణి, సోడదాసి. సెల్వియ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధికి రూ.42వేలు విరాళం

**పెనుగొండ,మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయం కోసం వడలి గ్రామస్తులు నుండి 42 వేల రూపాయలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా చెక్కును ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు వడలి గ్రామస్తులు అందజేశారు. వరద బాధితులకు ఆపన హస్త అందించాలని ఉద్దేశంతో విరాళాలు సేకరించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి చంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి చంటి, అంగర వరప్రసాద్, గణపతినీడి వెంకట రామారావు,మేకా శివయ్య, కట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

